విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు,శుక్రవారం 08, డిసెంబర్ 2023

రైతుల ఉచిత భీమాపై సీఎం జగన్నాటకం

సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర - అనంతపురం అర్బన్ : అనంతపురంలోని స్థానిక నీలం రాజశేఖర్రెడ్డి భవనంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సాగు చేసిన భూమి ప్రభుత్వ లెక్కల ప్రకారం 0.04హెక్టర్లు.దీని ప్రకారం రాష్ట్రంలో సాగు చేసిన రైతులు 16మంది మాత్రమే.ఖరీఫ్లో అరవై లక్షల మంది రైతులు 37.75లక్షల హెక్టర్లలో 93.17లక్షల పంటలు ఈ క్రాఫ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ఫసక్ భీమా యోజన పోర్టల్లో ఖరీఫ్ పంటలకు నమోదైన ఉచిత పంటల భీమా ఎంత విస్తీర్ణానికి వర్తిస్తుందో ప్రశ్నర్థకంగా మారిందన్నారు. ఏ వంటకు ఎంత ఇన్సూరెన్స్ చేసారో రైతులకు తెలియని పరిస్థితి అని అన్నారు. ఈ క్రాఫ్, ఈకెవైసి చేసిన ప్రతి రైతుకు ఉచిత పంటల భీమా కల్పించాలన్నారు. జిల్లాలో 28మండలాలలో వ్యవసాయశాఖ ప్రత్యేక బృందాలు మూడు వారాల పాటు లెక్కపెట్టారు.35శాతం కంటే అధికంగా దెబ్బతిన్న పంటలకు పరిహారం ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 14న ఐదు జీఒలను విడుదల చేసింది. వేరుశనగ, పత్తి పంటలకు హెక్టరుకు 17వేల రూపాయలు,జొన్న,సద్ద, ఆముదం పంటలకుహెక్టరుకు 8వేలరూపాయలు, కంది,సోయబీన్,ప్రొద్దుతిరుగుడు పంటలకు హెక్టరుకు పదివేల రూపాయలు, మొక్కజొన్న పంటకుహెక్టరుకు 12500రూపాయలు చొప్పున నిర్ధారణ చేసారన్నారు.రైతులకు సంబంధిరైతు సంఘం, సిపిఐ పార్టిగా అనేక దాపాలుగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టామన్నారు.గ్రామ సచివాలయం,తహసీల్దార్ కార్యాలయం వదులుకొని కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేపట్టామన్నారు.కానీ ప్రభుత్వం దీనిపై ఆలోచించడం లేదన్నారు.ఈ నెల 10వతేదీ జిల్లాలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో విస్తృత సమావేశంలో ఈ అంశాన్ని చర్చించి ప్రభుత్వ మెడలు వంచే విధంగా కార్యక్రమాన్ని రూపొందించుకుంటామన్నారు.జగన్మోహన్ రెడ్డికి కేవలం నెలలు మాత్రమే మిగిలున్నాయి. తెలంగాణలో గట్టి పరిస్థితిని చూసారు కదా కెసిఆర్ ఓడిపో యాడు.అరకమైన పరిస్థితులు ఇక్కడ కూడా ఉన్నాయి. రైతులను పట్టించుకోకుంటే మిమ్మల్ని కూడా రైతులు పట్టించుకోరు. అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు పి.నారాయణస్వామి, సి.మల్లికార్జున, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. రామకృష్ణ పాల్గొన్నారు.

వృద్ధులకు, వితంతువులకు ఫించన్ ఇవ్వాలి

విశాలాంధ్ర - డి.హీరేహాళ్ : రాష్ట్రంలో ఉన్న వృద్ధులకు, వితంతువులకు, కళాకారులకు తదితర సంక్షేమ పెన్షన్ దారులందరికి పెన్షన్ నెలకు రూ.6వేలు పెంచి అందించా లని సిపిఐ తాలుకా కార్యదర్శి ఎం.నాగార్జున పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయ ం-2లో ఆయన సిపిఐ నాయకులతో కలిసి సచివాలయ అధికారికి వినతిపత్రం అందించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగి వయస్సు ఉండి భార్య, భర్త ఇరువురూ జీవించి ఉంటే రిటైర్డ్ పెన్షన్ ఉద్యోగులకు ఇచ్చే పెన్షన్ మాదిరిగా ఇరువురికి పెన్షన్ సదుపాయం కల్పించాలని, 50సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ అందించాలని పేర్కొన్నారు. వివిన్న ప్రతిభావంతులు లేక వికలాంగులకు ఇస్తున్న పెన్షన్ను నెలకు రూ.3వేలు నుండి రూ.7వేలు పెంచి అందించాలన్నారు. ఈ డిమాండ్లను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలుచేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు హనుమం తు, నరసింహులు, తిప్పేస్వామి, రైతులు, వృద్ధులు కె.లింగప్ప,ఎం.ఈరన్న, నాగప్ప, పర్సప్ప, గౌరమ్మ, బసప్ప, బసవరాజు, తిమ్మప్ప,మల్లప్ప పాల్గొన్నారు.

మహిళలకు జీవనోపాధుల కల్పన

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం: మహిళలకు శక్తివంతమైన జీవనోపాధులు కల్పించుటలో భాగంగా "ఉన్నతి-మహిళా శక్తి" పథకాన్ని అమలు చేయడం జరుగుతోందని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ ఆవరణలో ఉన్నతి - మహిళాశక్తి పథకాన్ని జాయింట్ కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మహిళా లబ్ధిదారులకు ఆటోలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నతి-మహిళాశక్తి పథకం కింద ఎస్సి మరియు ఎస్టీ నిరుపేద మహిళలకు 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వడ్డీ లేని రుణాల ద్వారా రాష్ట్రంలో 226 యూనిట్లు లక్ష్యం కేటాయించగా, 234 యూనిట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే అనంతపురం జిల్లాలో 11 యూనిట్లు లక్ష్యం కేటాయించగా,13 యూనిట్లు మంజూరు చేయడం జరిగిం దని తెలిపారు. ఆటోకి, లబ్ధిదారులకు తప్పనిసరిగా బీమా చేయించాలన్నారు. నిర్ణీత వాయిదాలు వడ్డీ లేని అప్పు గ్రామసంఘం ద్వారా తెరిగి చెల్లించవలసి వుంటుందన్నారు. ఈ పథకం కింద అందించిన ఆటో లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, యాంకర్ పర్సన్ మంజుల, ఏపిడీలు,లబ్ధిదారులు, పాల్గొన్నారు.

అక్రమ ఇసుక తవ్వకాలను ఆపండి

సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : కేంద్ర పర్యావరణ,అటవీ శాఖ నుంచి పర్యావరణ అనుమతులు ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారటి ఆఫ్ ఇండియా (ఐడబ్ల్యూఏఐ)నుంచి నిరంభ్యంతర పత్రం (ఎన్ఒసి)పొందకుండా రాష్టంలో ఇసుక రీచ్లలో తవ్వకాలు చేపట్టడం సరికాదన్నారు.పర్యావరణ అనుమతులు, ఎన్ఓసి లేని నేపథ్యంలో టెండర్ను ఎవరికీ అప్పగించకుండా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తామని ఓ దశలోస్పష్టం చేశారన్నారు. టెండర్ ప్రక్రియ ద్వారా ఇసుక తవ్వకాలకు అనుమతి పొందిన కాంటాక్ట్ ఏజెన్సీలకు ఇప్పటికే లెటర్ ఆఫ్ ఇండెంట్ జారీ చేశామని కేంద్ర ప్రభుత్వం చెప్పినా రాష్టంలో ఇసుక తవ్వకాలు ఆపడంలేదన్నారు.తాడిపత్రి, కళ్యాణదుర్గం మంత్రి ఉషశ్రీ కనుసైగల్లో ప్రాంతాలలో పెన్నా నదిలో అక్రమంగా ఇసుక దోపిడీ జరుగుతున్న పట్టించుకున్న పాపాన పోలేదని ఓ ప్రకటన లో తెలియజేసారు.

రైతు సంఘం సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర -కూడేరు: మండల కేంద్రముతో పాటు గ్రామాల్లో గురువారం సీపిఐ అనుబంధ రైతు సంఘం ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ రైతు సంఘం మండల అధ్యక్షులు రమణ మాట్లాడుతూ రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు అప్పుల్లో కూ రకు పోయారన్నారు. రైతు రుణాలు రద్దు చేసి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ధనరాజ్, వెంకటేష్ పాల్గొన్నారు.

మట్కా నిర్వాహకుల అరెస్ట్

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం పట్టణ శివార్లలో మట్కా నిర్వహిస్తున్న పదిమంది వ్యక్తులను స్థానిక డిఎస్పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో దాడులు చేసి అదుపులోకి తీసుకున్నారు. పక్కా సమాచారం అందుకున్న పోలీసులు గురువారం ఉదయం కళ్యాణదుర్గం శివారులలోని బైపాస్ రోడ్డులో శ్రీనివాస కళ్యాణం మంటపం ఎదురుగా మట్కా నిర్వహిస్తున్న పదిమందిని అరెస్టు చేసి వారి నుండి 48,230 రూపాయల నగదు మట్కా చీటీలు సెల్ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. కొందరు వ్యక్తులు మట్కా ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం ఇచ్చిన వ్యక్తిని బెదిరించిన నిర్వాహకులు పారిపోవడానికి ప్రయ త్నించగా సిఐ, ఎస్ఐ ఇతర సిబ్బంది దాడులు నిర్వహించి అదుపులోకి తీసుకున్నారు. కళ్యాణదుర్గం నియోజకవ ర్గంలో అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడకూడదని, అలాంటి వ్యక్తులపై నిఘా ఉంచి తమకు సమా చారం ఇవ్వాలని డిఎస్పి శ్రీనివాసులు ప్రజలను కోరారు. మట్కా నిర్వాహ కులను దాడి చేసి పట్టుకున్న పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ అన్బు రాజన్ అభినందించారు.

ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి సతీమణి మృతి

విశాలాంధ్ర-ఉరవకొండ: శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి సతీమణి ఉమాదేవి (55) గురువారం ఉదయం అనారోగ్యంతో హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆమె మృతి పట్ల జిల్లాలోని వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ,సిపిఐ,సిపిఎం పార్టీలకు చెందిన నాయకులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే ఇలా జరగడం బాధాకరమన్నారు.ఎమ్మెల్సీ వై శివరాం రెడ్డి కుటుంబానికి సానుభూతిని తెలియచేశారు. ఉమాదేవి భౌతిక కాయాన్ని వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామానికి తీసుకొచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

SRI VANI INSTITUTE OF MANAGEMENT & SCIENCES
(Approved by AICTE, New Delhi & Affiliated to SKU, Ananthapuramu)
N.H. 44, Kakkalapalli Cross, Near Sakshi Press, ANANTAPUR - 515 002 (AP) Ph: 8977550486

ADMISSION NOTIFICATION FOR SPOT ADMISSIONS & CATEGORY 'B' SEATS

Applications are invited from the eligible candidates for the academic year 2023-24under Spot admissions & Category 'B' Seats into the First year MBA & MCA Courses. Applications issue on wards 06-12-2023. Last Date: 11-12-2023.

Courses	Vacant seats	
	SPOT	CATEGORY 'B' SEATS
MBA	90	36
MCA	27	18

Eligibility: As per the guidelines issued by APSCHE. Sd/- Prinicipal

ఘనంగా కామ్రేడ్ పూలకుంట సంజీవులు వర్ధంతి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : అనంతపురంలోని సిపిఐ జిల్లా కార్యాలయం నందు పూలకుంట సంజీవులు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కేశవరెడ్డి అధ్యకత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, సహాయ కార్యదర్శులు పి.నారాయణస్వామి, సి.మల్లికార్జున,పూలకుంట సంజీవులు కుమారులు జయంత్,అజయ్ లు హాజరయ్యారు.పూలకుంట సంజీవులు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ మాట్లాడుతూ పూలకుంట సంజీవులు స్వాతంత్ర సమరయోధుడు. కమ్యూనిస్టు కవి. గాయకుడు. వ్యాసకర్త అనంతపురం జిల్లాలో ప్రారంభ రోజుల్లో కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకున్న అతికొద్ది మందిలో ఒకరు పూలకుంట సంజీవులు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం తొలి కార్యదర్శిగా పూలకుంట సంజీవులు. అనంతపురం తాలూకాలోని పూలకుంట గ్రామంలో 07-09-1920 తేదీన జన్మించినారు.నాగిరెడ్డి సత్తార్ సాబ్. కే నరసింహారెడ్డి. వన్నూరప్ప.వన్నూరు రెడ్డి.ఓబులేసు. రాయమ్మ. మొదలైన చురుకైన కమ్యూనిస్టు కార్యకర్తలు వసులూరి ఎరికిలప్ప అనంతపురం జిల్లా బోర్డు మెంబర్. కాంగ్రెస్ కార్యకర్త ఖద్దరుదారి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కార్యక్రమంలో గ్రామాలు తిరిగి ప్రచారం చేస్తూ అమలు చేసేవారని తెలిపారు.పూలకుంట. చియ్యేడు.దుర్గం.పసులూరు.గ్రామాల్లో మద్యపాన నిషేధం ప్రచారంచేసే వారు.అని అన్నారు. అనంతపురం జిల్లా పరిస్థితి సంజీవులు ఒకచోట ఇలా వర్ణించారు. గ్రామీణ ప్రాంతాల్లో భూములన్ని 90 శాతం ఒక్కరి స్వాధీనంలోనే ఉండేవి. ఆ భూములన్నీ ప్రభుత్వ బంజరు. 20 ఎకరాలకు కట్టి వందల ఎకరాలు ఆక్రమించిన దిక్కులేదు. కొండలు కోనలు. గుట్టలు. కుంటలు. చెరువులు పెత్తందారుల ఆధీనంలో ఉండేవని అన్నారు. గ్రామాల్లో భూమిలేని పేదలంతా వెట్టి చాకిరి చేయవలసిందే. పని ఒత్తడి భరించలేక ఆకలి అవసరాలకు తెచ్చుకున్న అప్పులు తీర్చలేక ఆకలి భరించలేక పేదవారు పారిపోతే గ్రామపెత్తందారుల ఊర్లన్నీ వెతికి ఊరికి పుట్టకు వచ్చి ఖమ్మానికి నిలగట్టేసేవారన్నారు.పేదవారు ఆకలి కొని భూస్వాములు పొలాల్లోపండిన కాయో. కసరామో తింటే పెద్ద నేరంగా భావించేవారని చెప్పారు.కూని నేరం కంటే దొంగతనం చాలా భయంకరంగా ఉండేదన్నారు.భూస్వామి వ్యవస్థను నిర్మూలించకపోతే గ్రామ సీమలో శాంతి సౌభాగ్యాలతో ప్రజాస్వామికంగా బతకలేవని రైతులు కూలీలను శ్రామిక వర్గ చైతన్యంతో చైతన్యపరిచి పోరాటాలకు దింపింది ఎర్రజెండా అని గుర్తు చేశారు. పూలకుంట సంజీవులు భూపంపక చట్టం రాకముందే కమ్యూనిస్టు పార్టీ పూలకుంటలో 290 ఎకరాల ఆక్రమించి పేదల కు పంచరన్నారు.జిల్లాలో ఇదే తొలిభూఆక్రమణ పోరాటమని అన్నారు.కమ్యూనిస్టు పోరాటంలో పాల్గొన్న యోధుడు పూలకుంట సంజీవులు భూపంపకం, కూలీ రేట్లు పెరుగుదల, బ్లాక్ మార్కెట్లను అరికట్టడం మొదలుకు ఆర్థిక పోరాటంలోనూ, కుల వివక్ష,స్త్రీ విద్య పేదరికం చదువు వంటి సామాజిక సమస్యల్లోనూ పోరాడి ఎన్నో విజయాలు సాధించిన కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో భాగస్వాముగా ఉన్నందుకు తన జీవిత ధన్యమైందని పూలకుంట సంజీవులు తృప్తి పొందేవారన్నారు.అంతేకాకుండా వృద్ధాప్యం వచ్చిన తుది శ్వాస విడిచే వరకు కమ్యూనిస్టు పార్టీ ఆఫీసుకు ప్రతిదినము రిక్షాలో వచ్చి ఆఫీసులో కూర్చుని వారి సమస్యల పైన ఆఫీస్ కి వచ్చిన వారికి సలహాలు సూచనలు చేస్తూ కమ్యూనిస్టు పార్టీని ముందుకు నడిపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రంగయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. రామకృష్ణ, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి డి. పెద్దయ్య, జిల్లా ఆఫీస్ బేరర్స్ తిరుపాలు, నాగరాజు, నాగమణి, శ్రీనివాసులు, బుక్కరాయసముద్రం మండల కార్యదర్శి మర్రిస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆనంద్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- ఆశా వర్కర్లకు 26 వేలు కనీస వేతనం ఇవ్వాలి
- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్

7విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈ రోజు అనంతపురము కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఆందోళన చేస్తున్న నాయకులను అరెస్టు చేసి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ తరలించి అనంతరం సొంతపూచి కత్తుతో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ముఖ్యమంత్రి ఇచ్చిన ఓక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు,కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం ఓక్క కుటుంబం బతకాలంటే 26 వేలు అవసరం అని చెబుతున్న సందర్భంలో ఆశా వర్కర్లు 10 వేలతో ఎలా బతకాలన్నారు,ఆశా వర్కర్లు స్కీం వర్కర్లు అంటూనే రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన సంక్షేమ పథకాలు నిలుపుదలచేయడం దుర్మార్గం అన్నారు. కరోనా తో మరణించిన ఆశాలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తామన్న 50 లక్షల ఎక్సగ్రేషియా 5 పైసలు కూడా ఇవ్వలేదన్నారు,రిటైరైన ఆశా వర్కర్లకు తోటి ఆశాలు చెందాలు వేసుకొని సత్కరించాల్సిన పరిస్థితి ఎర్పడడం ప్రభుత్వాలకు సిగ్గుచేటన్నారు. రిటైరైన వారికి కనీసం 5 లక్షలు బెన్ఫిట్స్ ఇవ్వాలన్నారు. ఇందులో భాగంగా ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవేణి మాట్లాడుతూ ఆశాలకు పనిభారం పెరిగిపోయాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పనిచేయని ఫోన్లు ఇచ్చి యాపుల ద్వారా పనిచేయమంటే ఏవిధంగా చేస్తారన్నారు,పీహెచ్ లల్లో మెడికల్ ఆఫీసర్లతో పని వేధింపులు పెరిగిపోయాయన్నారు.టీబి,లెప్రసీ సర్వేలు చేయమనిచెప్పి 4 సం,లు ఇవ్వాల్సిన అలవెన్సులు ఇవ్వలేదన్నారు. సాధారణంగా మరణించిన ఆశాలకు 10 లక్షలు ఎక్సగ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యూ సి జిల్లా సహాయ కార్యదర్శి రాజు,మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి,నాయకులు శివకృష్ణ,ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పార్వతి, హసీనా, ఫాతిమా, చిట్టి, సుగుణ, దుర్గమ్మ, అనంతలక్ష్మి పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

పంట పొలాలను పరిశీలించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-ఉరవకొండ : తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొన్నప్పటికీ సహాయక చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని సిపిఐ పార్టీ ఉరవకొండ నియోజకవర్గం కార్యదర్శి జే.మల్లికార్జున, వజ్రకరూరు మండల కార్యదర్శి సుల్తాన్ అన్నారు. గురువారం వజ్రకరూరు మండలంలో వర్షాలు లేక ఎండిపోయిన పప్పు సెనగ పంట పొలాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గంలో ఖరీఫ్, రబీ సీజన్లో రైతులు సాగుచేసిన వేరుశనగ, పప్పు శనగ, కంది, పత్తి తదితర పంటలు పూర్తిగా దిగుబడిని కోల్పోయాయన్నారు. మరోపక్క హెచ్ఎల్ సి,హంద్రీనీవా, జీబిసి కాలువల కింద దాదాపు 40 వేల ఎకరాలలో సాగైనా పంటలకు కూడా నీరు అందే పరిస్థితి లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. వరుస కరువుల వల్ల అప్పులు పెరిగిపోయి కుటుంబ పోషణ కూడా భారమై అనేకమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు, గ్రామాల్లో పశువులకు కూడా పశుగ్రాసం దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు, రైతులు వ్యవసాయ పనులు లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని ఇంత తీవ్రంగా కరువు పరిస్థితులు ఉంటే ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహకారాలు అందించలేద న్నారు, కరువు మండలాలుగా ప్రకటించి చేతులు దులుపుకున్నారే తప్ప రైతాంగాన్ని ఆదుకోవడానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదు అన్నారు.అంతేకాకుండా పంట పెట్టుబడుల కోసం రైతులు తీసుకున్న రుణాలను రద్దు చేయాలని, కరువు సహాయక చర్యలు చేపట్టి గ్రామాలలో ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు హనుమంతు,రామాంజనేయులు, ఎర్రి స్వామి, నారాయణ స్వామి, వన్నూరప్ప రాజు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపుకు సైనికుల్లా పని చేయండి

విశాలాంధ్ర-ఉరవకొండ: రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు కార్యకర్తలు అందరూ సైనికుల్లా పనిచేయాలని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు ముఖ్య నాయకులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి పార్టీ అరాచక పాలనను కొనసాగిస్తుందని రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదన్నారు. చంద్రబాబు నాయుడు, అచ్చం నాయుడు పై అక్రమ కేసులు బనాయించి ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తుందన్నారు. రానున్నది తెలుగుదేశం పార్టీ నేనని అందరూ కలిసికట్టుగా ఐక్యంగా పార్టీని గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. అలాగే రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ ఉన్న డబ్బులు దండుకుంటున్నా ఆస్పత్రులను సీజ్ చేయాలి

డి.ఎం.అండ్ హెచ్.ఓ భ్రమరాంబ దేవికి సిపిఐ నగర్ సమితి వినతి

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : ఆరోగ్య శ్రీ పథకం ఉన్న పేద ప్రజల నుంచి డబ్బులు దండుకుంటున్న ఆస్పత్రులను వెంటనే సీజ్ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ నగర సమితి, నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు గురువారం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భ్రమరాంబ దేవి, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ ల కు వినతి పత్రం అందజేశారు. అనంతరం సిపిఐ నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు మాట్లాడుతూ...అనంతపురము నగరంలోని ప్రైవేటు ఆసుపత్రుల నందు వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ పథకం కింద పేద ప్రజలకు దాదాపు 3వేల పైచిలుకు రేషన్ కార్డ్ కల్గిన నిరుపేదలందరికి వైద్య సేవలు ఉచితంగా అందిస్తామని ప్రభుత్వం చెబుతున్నది. కానీ ప్రైవేట్ ఆసుపత్రుల యాజ మాన్యం నగరంలో రోగుల వద్ద ఆరోగ్యశ్రీ కింద అడ్మిషన్ చేసుకొని ఉచితంగా ఆరోగ్యశ్రీ కింద చేయవలసిన వైద్యం ప్రజల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో 4 రోజుల క్రితం నగరంలోని "స్నేహలత హాస్పిటల్" నందు ఒక దళిత గర్భిణీ స్త్రీ అడ్మిట్ అయితే ఆరోగ్యశ్రీ కింద వారిని అడ్మిట్ చేసుకోవాలి, ఉచితంగా వైద్యం అందించాలి. కానీ వారితో నార్మల్ డెలివరీకి రూ,18,000/- లు మరియు టెస్టింగ్, స్కానింగ్, మెడిసిన్ కు వారితో డబ్బులు వసూలు చేయడం చాలా దారుణం అని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకం వుంది కదా అని అడిగితే మా హాస్పిటల్కు ఆరోగ్యశ్రీ లేదు అని చెప్పడం జరిగిందన్నారు. ఆ ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం ఈ నెల 4వ తేదీన దళిత మహిళ కె. లలిత, భర్త: అవినాష్, పెద్దవడుగూరు గ్రామం దంపతుల వద్ద దాదాపు రూ॥ 24,000/-లు వరకు వసూలు చేయడం జరిగిందన్నారు. గంగా, గౌరీ టాకీసు వద్ద గల స్నేహలత నర్సింగ్ హోమ్ యాజమాన్యం మీద చట్టరీత్యా చర్యలు తీసుకొని వారికి గల ఆరోగ్యశ్రీ పథకాన్ని రద్దు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్రెడ్డి నిరుపేదలందరికి వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ కింద వైద్యం ఉచితంగా ఆంధ్రప్రదేశ్ కాక పక్కరాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో కార్పొరేట్ ఆసుపత్రులలో పేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తామని పత్రికా ప్రకటనలే తప్ప, పేదవారికి ఉచిత వైద్యం అందడం లేదని దుయ్యబట్టారు. ప్రభుత్వం దాదాపు 1000 కోట్ల వరకు ప్రైవేటు ఆసుపత్రులకు బకాయిలు చెల్లించకపోవడం వల్ల అనంతపురము జిల్లాలో 60 నుండి 70 కోట్ల రూపాయలు ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించాలని ఆసుపత్రి యాజమాన్యం తెలుపుతున్నది. సక్రమంగా పేదవాడికి ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందించలేకపోతున్నారు వాపోయారు. వెంటనే నగరంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రైవేట్ ఆసుపత్రులు నందు సక్రమంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని, అలాగే రేషన్ కార్డు గల నిరుపేదలకు ప్రైవేట్ ఆసుపత్రులు నందు ఉ చితంగా వైద్యం అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నగర సమితి డిమాండ్ చేస్తోందన్నారు. డి ఎం అండ్ హెచ్ ఓ, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్లు మాట్లాడుతూ... ఆరోగ్యశ్రీ ఉన్న డబ్బులు వసూలు చేస్తున్న ఆస్పత్రులపై చర్యలు తీసుకుంటామన్నారు. పది రోజుల్లో సమస్యను పరిష్కరించి బాధితురాలకు ఆస్పత్రి వారు వసూలు చేసిన నగదును ఇప్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి కే. అల్లిపిర , బి. రమణ, ఏఐవైఎఫ్ నారాయణస్వామి, సుందర్ రాజు, సంతోష్ కుమార్, మున్నా, సూరి, రాజు, రహంతుల్లా, వరలక్ష్మి, కమ్మక్క, చారి, శ్రీనివాసులు , నాగప్ప,రమేష్, మున్ ఆఫ్,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు,శుక్రవారం 08, డిసెంబర్ 2023

ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు పేర్కొన్నారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ అనుబంధం హెల్త్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి)ఆధ్వర్యంలో కలెక్టర్ అరుణ్ బాబుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ చాలి చాలని జీతలతో ఆశవార్కర్స్ తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. పనికి తగ్గ వేతనము ఇవ్వకుండా పనిఒత్తిడి తో మానసికంగా ఇబ్బంది లకు గురువుతున్నారన్నారు. ఆశవర్కర్స్ని కార్మికులుగా గుర్తించాలిని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీసవేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, ఆశలపై పనిబారం తగ్గించాలని, 10 లక్షల గ్రూప్ ఎన్సూరెన్స్ సౌకార్యం కల్పించాలని, ప్రభుత్వసెలవులు, మెడికల్, మీటర్నటి లీవ్ లు ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ బెన్ఫిట్ 5లక్షలు ఇవ్వాలని, సంక్షేమపతకాలు అమలు చెయ్యాలన్నారు. ఏన్ మ్, హెల్త్ సెక్రటరీ ల నియామకలలో ఆశలకు వేయిటేజీ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు గౌస్,ఆశవర్కర్లు గాయత్రీ,అనసూయ, సునీత, అమిన, నాగసుధ, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రైతుల పంట సాగు సహాయమును పెంచాలి

ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జే వి రమణ

విశాలాంధ్ర-ధర్మవరం: రైతుల పంట సాగు సహాయమును మరింత పెంచాలని ఏపీ రైతు సంఘం శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి జే. వి. రమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఆర్డిఓ కార్యాలయంలోని ఏవో కతిజున్ కుబ్రకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 32 మండలాలుగాను కేవలం 21 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం దారుణమని, మిగిలిన 11 మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించి, రైతులను ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. రైతులను ఆదుకోవడానికి కరువు సహాయక చర్యలను వెనువెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు చేస్తున్న సాగు సాయం కేవలం రూ.13,500 మాత్రమే ఉందని దీని ప్రకారంగా రైతు కుటుంబానికి రోజుకు 37 రూపాయలు మాత్రమే వర్తిస్తుందని, ఇటువంటి సాయం వలన ఏ రైతు పంటను సాగు చేయడం సాధ్యం కాదని తెలిపారు. అలా కాకుండా ప్రతి కుటుంబానికి రోజుకు 200 రూపాయలు వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా మార్కెట్ సౌకర్యం కల్పించాలని, పెండింగ్లో ఉన్న పట్టు రైతుల ఇనిషియేటివ్ పాల రైతులకు ఎన్నికల సందర్భంగా లీటరుకు నాలుగు రూపాయలు ఇన్సిట్యూ చెల్లిస్తామని చెప్పిన హామీని కూడా అమలు చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, మల్లికార్జున, రైతు సంఘం మండల నాయకులు పాల్గొన్నారు.

డి పట్టా భూములను పట్టా భూములుగా మార్పునకు శ్రీకారం

విశాలాంధ్ర-కొత్తచెరువు: డి పట్టా భూములను పట్టా భూములుగా మార్చడానికి ప్రభుత్వం జీవో జారీ చేసిందని డి పట్టా భూములున్న రైతుల వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు పంపుతామని. తాసిల్దార్ రామాంజనేయరెడ్డి తెలిపారు, మండల పరిధిలోని బైరాపురం,చెన్న రాసిపల్లి, ఎర్రబెల్లి,బండ్లపల్లి ,అప్పలవాడపల్లి, గ్రామాల్లో డిప్యూటీ తాసిల్దార్ విఆర్వో తో కలిసి ఆయన గ్రామంలో సర్వే నిర్వహించారు డి పట్టా భూములు ఉన్న రైతులు ఇంటి వద్దకు వెళ్లి యాప్లో రైతుల ఫోటోలు వేలిముద్రలను అందులో పొందుపరిచారు. ఈ పట్టా భూములుగా మారాలంటే ప్రభుత్వం నుండి పట్టా పొంది 20 సంవత్సరాలు పూర్తి అయి ఉండాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ స్వాతి ,వీఆర్వో ఓబులేసు ,మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడిని పరామర్శ

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండలంలోని నాచేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఏ.టి. శివకుమార్ పక్షపాతంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న వైఎస్ఆర్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బి.శివకుమార్ ఏ.టి.శివకుమార్ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జి బి శివకుమార్ మోరబాగల్ సర్పంచ్ తిప్పేస్వామి,మాజీ సర్పంచ్ ఈర లక్కప్ప, బి.హెచ్. రాయుడు,ఉప సర్పంచ్ రమేష్, ఎంపిటిసి పాతలింగప్ప,కాంగ్రెస్ నాయకుడు ఈరన్న, మాజీ ఎంపీటీసీ నరసింహమూర్తి, దేవరహట్టి రంగదామప్ప,తదితరులు వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.

కంటి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - అగళి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఆర్డిటి ఆడిటోరియం లో గురువారం జడ్పీటీసీ ఉమేష్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి వైద్యులు 100 మంది కి వైద్యా పరీక్షలు నిర్వహించారు. గడచిన నాలుగు నెలల్లో మండలకేంద్రంలో 3 సార్లు ఉచిత కంటి వైద్యా పరీక్షలు నిర్వహించి చికిత్స అవసరం వున్నా వారికి బెంగుళూరు లోని శంకర కంటి ఆసుపత్రి లో ఉచితంగానే శస్త్ర చికిత్స లు నిర్వహించడం పట్ల మండల ప్రజలు ఎలాంటి ఖర్చు లు లేకుండా శస్త్ర చికిత్స లు పొందిన ప్రజలు జడ్పీటీసీ ఉమేష్ చేసిన సేవలను అభినందిస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా దాదాపు 500 మంది వరకు కంటి శస్త్ర చికిత్స లు చేయించినట్లు జడ్పీటీసీ ఉమేష్ తెలిపారు. గురువారం నిర్వహించిన 100 మంది వైద్యాపరీక్షల్లో 50 మందికి కంటి పరీక్షలు అవసరమని గుర్తించి బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి కి శస్త్ర చికిత్స లకు ప్రత్యేక బస్ లో తరలించారు. అదేవిదంగా గతంలో వైద్యాపరీక్షలు నిర్వహించిన 150 మందికి కంటి అద్దాలను ఈసందర్భంగా పంపిణి చేశారు. మారుమూల ప్రాంతాల్లో ఇలాంటి వైద్యాపరీక్ష లు నిర్వహించడం మండల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - బుక్కపట్నం : మండల కేంద్రంలో రామాలయ గుడి నిర్మాణానికి రామాలయ ఆలయ కమిటీ అధ్యక్షుడు కెంప రాజు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. రోడ్డు విస్తరణలో భాగంగా గుడి కోల్పోగానూతనంగా రామాలయ గుడి నిర్మించాలని గ్రామస్తులు ఒక కమిటీగా ఏర్పడి దాదాపు కోటి రూపాయల వ్యయంతో గుడి పునరుద్దించాలని సంకల్ప ంతో భూమి పూజ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. త్వరలోనే గుడి నిర్మాణ పనులు చేపడతామని దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గొర్ల కృష్ణ, అక్కులప్ప,పూలకుంట్ల శీన, రాము,గ్రామస్తులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఓటరు జాబితా చేపట్టాలి

విశాలాంధ్ర-ఓడిసి రూరల్: ఓటరు జాబితా ను పకడ్బందీగా చేపట్టాలని మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి పల్లె రఘునాథ్ రెడ్డి సచివాలయ సిబ్బందికి సూచించారు. మండలంలోని దబురువారిపల్లి సచివాలయాన్ని గురువారం పల్లె సందర్శించారు. ఓటరు జాబితా పరిశీలన, మార్పులు, చేర్పులు తదితర అంశాల పై బిఎల్ఓలతో ఆరాతీశారు. అనారోగ్యంతో మృతి చెందిన అమిర్ బాష భార్య షకీలా(50) భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, రూ.5 వేలు ఆర్థిక సాయం చేశారు. మాజీ కన్వీనర్ రాజారెడ్డి, స్థానిక నాయకులు ఎద్దుల కరుణాకర్ రెడ్డి, ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి,సూర్యనారాయణ రెడ్డి,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్రలో పాల్గొన్న అశ్వర్థనారాయణ

విశాలాంధ్ర-గుడిబండ: మడకశిర పట్టణంలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సుయాత్రలో హారేసముద్రం అశ్వర్థనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ఇంచార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం, జిల్లా పార్టీ అధ్యక్షులు మాలగుండ్ల శంకర నారాయణ, జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ , నియోజకవర్గం పరిశీలకులు పోకుల అశోక్ కుమార్,హిందూపురం ఇంచార్జ్ దీపిక వేణురెడ్డి, తదితర పార్టీ పెద్దలను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి, స్వాగతం పలకారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా కార్పొరేషన్ చైర్ పర్సన్ నలిని రంగే గౌడ్, వైఎస్ఆర్సిపి నాయకులు హారే సముద్రం న్యాయవాది అశ్వర్థ నారాయణ, గుడిబండ, అమరాపురం జడ్పిటిసి సభ్యులు బి ఎన్ భూతరాజు, స్వారక్క నరసింహమూర్తి, నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ తిరుగులేని మెజారిటీని సాధిస్తాం

టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర - ధర్మవరం : ధర్మవరం నియోజకవర్గంలో టిడిపి తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎర్రగుంట పార్టీ కార్యాలయంలో పరిటాల శ్రీరామ్ సమక్షంలో మాజీ ఎంపీపీ మద్దిలేటితో పాటు అధిక సంఖ్యలో కుటుంబాలు టిడిపిలో చేరారు. అనంతరం మద్దిలేటి తో పాటు వచ్చిన ఇతర కుటుంబాల వారికి పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీలోకి చేరిన వారందరూ కూడా సైనికుల పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైసీపీ వారితోపాటు పార్టీకి ద్రోహం చేసే వారి పేర్లను తాను అనునిత్యం పరిశీలిస్తున్నానని తెలిపారు. నియోజకవర్గంలో కీలకంగా ఉన్న మాజీ ఎంపీపీ వాల్మీకి ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ సాకీ మద్దిలేటి తోపాటు 175 కుటుంబాలు టిడిపిలో చేరిక పట్ల పరిటాల శ్రీరామ్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం మద్దిలేటి మాట్లాడుతూ టిడిపిలో తాము ఎప్పుడో చేరాల్సి ఉందని కానీ కొంతమంది నేతల యొక్క దుష్ప్రచారం వలన తాను చేరలేకపోయానని, తిరిగి తాను సొంతగూటికి చేరుకోవడం నాకెంతో ఆనందాన్ని ఇచ్చిందని వారు తెలిపారు. వైసీపీని ఎదుర్కొని నిలబడే శక్తి కేవలం పరిటాల శ్రీరామ్ కె ఉందని తెలిపారు. టిడిపి చేరికలో బిజెపి నాయకులు అడ్డుకోవడం సరైనది కాదని హితవు పలికారు. వచ్చే ఎన్నికల్లో టిడిపితప్పక గెలుస్తుందని అప్పుడు ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇంటి పట్టాలిచ్చి ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు గోనుగుంట్ల విజయ్ కుమార్, కమతం కాటమయ్య, నాయకులు పని కుమార్, చింతలపల్లి మహేష్ చౌదరి, పురుషోత్తం గౌడ్, కుంటిమద్ది రంగయ్య, జి.శ్రీనివాసులు, బోయ రవిచంద్ర,కాచర్ల కంచన్న ,పోతుకుంట లక్ష్మన్న, మేకల రామాంజనేయులు, నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, చట్టా లక్ష్మీనారాయణ, బొట్టు కృష్ణ, భీమనేని ప్రసాద్ నాయుడు, చిగిచెర్ల రాఘవరెడ్డి, బిబి, స్వర్ణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తితో సాధికారత

జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

విశాలాంధ్ర - పుట్టపర్తి : డ్వాక్రా సంఘాల్లోని ఎస్సీ,ఎస్టీ మహిళల అభ్యున్నతికి సంబంధించి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి "ఉన్నతి మహిళా శక్తి ఆటో పథకం " అనే ఒక నూతన పథకాన్ని ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టడం జరిగిందని,అర్హులైన ఎస్సీ, ఎస్టీ మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గురువారం ఉదయం పుట్టపర్తి కలెక్టరేట్ ప్రాంగణంలో డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో ఎంపికైన (ఇద్దరు ఎస్సీ మహిళలు, నలుగురు ఎస్టి మహిళలు) 6 మంది మహిళ లబ్ధిదారులకు ఆటోలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ మహిళలను ఆర్థికంగా బలవపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా జీవనోపాధికి 0 వడ్డీకే ఆటో రిక్షాలు అందిస్తున్నందున ప్రభుత్వ నిబంధన మేరకు సెర్ప్ ఉన్నతివి భాగం ద్వారా అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకొనిత ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని కలెక్టర్ తెలిపారు. అంతేగాక లబ్ధిదారులకు ఎటువంటి భారం లేకుండా సులభతరంగా వాయిదాలా రూపంలో తీసుకున్న రుణాలు చెల్లించుకుంటూ తమ కుటుంబాలను పోషించు కోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ప్రజా రవాణా సౌకర్యార్థం ఎస్సీ, ఎస్టి మహిళలు మహిళా శక్తి ఆటో రిక్షా పథకంపై అవగాహన పెంచుకొని మరింతగా లబ్ధి పొందాలన్నారు. లబ్ధిదారుల వివరాలు ఇలా ఉన్నాయి. నల్లమాడకు చెందిన శ్రీ చౌడేశ్వరి శ్రీ సాయి డ్వాక్రా ఎస్సీ మహిళా అనిత, మరియు సంతోషి భాయి ఎస్టి మహిళ, తనకల్లుకు చెందిన దుర్గా ఎస్సీ మహిళ, బత్తలపల్లికి చెందిన మౌనిక చంద్ర కళ ఎస్టి అమడుగు చెందిన మూడే మీనాక్షి ఎస్టి మహిళలు నేడు ఉన్నతి మహిళా శక్తి ఆటో పథకం ద్వారా లబ్ధి పొందారు. మొత్తం 6 మంది సభ్యులకు రూ.28,00, 621లను పథకం ద్వారా ప్రభుత్వం వడ్డీ లేని రుణ సహాయం మంజూరు చేసింది. ఒక్కొక్క ఆటో ఖరీదు రూ 3,35,1190 రూపాయలు కాగా అందులో సభ్యురాలి వాటా కింద రూ.33,629లు అలాగే సభ్యురాలి ఉన్నతి అప్పు మొత్తం రూ 30, 1671లుగా నిర్ణయించబడింది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ఇన్చార్జి పిడి రామ్మోహన్, ఏపీఎంలో లలిత రామప్ప, ఎంపికైన లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం వైసీపీతోనే సాధ్యం

మంత్రి గుమ్మనూరు జయరామ్

- మనకోసం.. మన పిల్లల భవిష్యత్తు కోసం జగనన్ననే గెలిపించుకోవాలి..ఎంపీ నందిగాం సురేష్
- అణగారిన వర్గాలపై అంతులేని ప్రేమ చూపే నాయకుడు జగనన్న...ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

విశాలాంధ్ర-మడకశిర : స్థానిక మున్సిపాలిటీలో గురువారం జరిగిన బీసీ సాధికారిక బస్సు యాత్రకు నియోజకవర్గం లోని ప్రజలు మహిళలు పోటాపోటీగా తరలివచ్చి బస్సు యాత్రను పండగ వాతావరణంలా మార్చారు. ఇసుకేస్తే రాలనంత జనం ఎండలో సైతం నిలబడి నాయకుల ప్రసంగాలను విన్నారు.ఈ సందర్భంగా మంత్రి గుమ్మనూరు జయరామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజిక విప్లవానికి నాంది పలికిన వ్యక్తిగా జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారన్నారు.సామాజిక న్యాయం నినాదం కాదు అమలు చేయాల్సిన విధానమని అధికారంలోకి వచ్చిన మొదటి రోజే జగనన్న చెప్పారని దానికి అనుగుణంగానే కనీవినీ ఎరుగని రీతిలో నవరత్నాల్లోని సంక్షేమ పథకాల ద్వారా పేదల ఖాతాల్లోకి రూ.2.40 లక్షల కోట్లను డీబీటీ ద్వారా జమ చేశారు. ఇందులో 75 శాతం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకే చేరాయి.30 లక్షల మందికి పైగా ఇంటి స్థలాలను ఇచ్చి,పక్కా గృహాలను కడుతూ,పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న మహనీయుడు సీఎం జగన్ ఒక్కరేనని కీర్తించారు.ఒకటో తేదీ ఉదయాన గడపల దగ్గరే పింఛన్లు అందిస్తూ,అవ్వాతాతల మొహాల్లో వెలుగులు నింపుతున్నారు.ఎంపీ నందిగాం సురేష్ మాట్లాడుతూ 25 మంది మంత్రివర్గంలో సామాజిక న్యాయాన్ని ఎలా చేయాలో దేశానికి చాటి చెప్పిన ఘనుడు జగన్ అన్నారు.ఐదుగురు డిప్యూటీ సీఎంలను నియమిస్తే,నలుగురు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల వారేకావడం హర్షించదగిన విషయం.2022 మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో ఆ వర్గాలకు చెందిన వారికి ఏకంగా 17 పదవులిచ్చారు.ఎవరు మనకు ధైర్యాన్ని ఇస్తారో ఎవరు మనకు మంచి చేస్తారో ఆలోచించి సరైన నిర్ణయాలు తీసుకొని ఓటు వేయాలని సూచించారు.మనకు సాధికారత ఇచ్చిన జగనన్నకు మనం తిరిగి అధికారం ఇవ్వాలన్నారు.ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరంతరం నా ఎస్సీ,నా ఎస్టీ,నా బీసీ,నా మైనార్టీ అంటూ వారి సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారు.అట్టడుగువర్గాల పిల్లల కోసం,పేద పిల్లల కోసం వారి ప్రాథమిక విద్య నుంచే లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు. ప్రభుత్వ పాఠశాలలను నాడు-నేడు ద్వారా కార్పొరేట్ స్కూళ్ల స్థాయికి అభివృద్ధి చేశారన్నారు.ఇంగ్లీషు మీడియం బోధనను ప్రవేశ పెట్టి,అమ్మ ఒడి,విద్యాదీవెన,వసతి దీవెన పథకాల ద్వారా నాణ్యమైన విద్యను అందించారు.ఎన్నెన్నో హామీలిచ్చి ఏ ఒక్కటీ నెరవేర్చని చంద్రబాబు మళ్లీ మోసం చేయడానికి వస్తున్నాడని ఆయన మోసాలు అందరికీ తెలుసని చంద్రబాబు ని నమ్మితే నిండా మునిగినట్టే.ఇక్కడ గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు అరాచకాలు,దోపిడీల గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుందన్నారు. అభివృద్ధి,సంక్షేమం విషయంలో జగనన్నతో పోటీపడేవారే లేరు భవిష్యత్తులో రారన్నారు.ఈ కార్యక్రమానికి మాజీమంత్రి శంకర్ నారాయణ, ఎంపీలు గోరంట్ల మాధవ్,నందిగాం సురేష్,హిందూపురం సమన్వయకర్త దీపిక,ఎమ్మెల్సీ మంగమ్మ,జడ్పీ చైర్పర్సన్ గిరిజమ్మ, బోయ,ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లు పొగాకు రామచంద్ర,నలిని రంగే గౌడ్ నియోజకవర్గంలోని ఎంపీపీలు,జడ్పీటీసీలు, కన్వీనర్ లో సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచనలో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎల్పీ సర్కిల్లో గల శ్రీ పద్మావతి డిగ్రీ కాలేజ్ విద్యార్థులు వ్యాసరచన పోటీలో మంచి ప్రతిభను కనపరచడం జరిగిందని ప్రిన్సిపాల్ మల్లికార్జున కరెస్పాండెంట్, జగదీష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవా సమితి ఎడ్యుకేషనల్ వింగ్ వారి ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి స్టేట్ లెవెల్ ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ లో మా డిగ్రీ కళాశాల విద్యార్థులు మొదటి బహుమతి లో ఎన్. లక్ష్మి (బీకాం), ధర్మవరం సమితి లెవెల్ లో మొదటి బహుమతి జె. ఆయేషా (బి ఎస్ సి), ద్వితీయ బహుమతిలో టి. ఆర్సియా (బి ఎస్ సి), జిల్లా స్థాయిలో జిల్లా ద్వితీయ బహుమతి జే. అయిషా(బీఎస్సీ) అత్యంత ప్రతిభ కనబరిచి, మంచి స్థానాలలో నిలవడం జరిగిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని, పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలని, స్ఫూర్తిదాయకంగా నడుచుకోవాలని, తద్వారా కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని వారు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కరేస్పాండెంట్ తో పాటు అధ్యాపకులు శ్రీనివాసులు, రామాంజనేయులు, బోధ నేతల బృందం అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వము యొక్క లక్ష్యమని 9వ వార్డు కౌన్సిలర్ మాసపల్లి సాయికుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం గాంధీనగర్ సచివాలయం వద్ద "పల్లెకు పోదాం" అనే కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం డిబిటి/ నాన్ డిప్యూటీ ద్వారా సంక్షేమ పథకాలకు అందజేసిన డిస్ప్లే బోర్డును (రూ.20.63 కోట్లు)వారు ఆవిష్కరించారు. అనంతరం మాసపల్లి సాయికుమార్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వము చేయలేని అభివృద్ధి పనులను నాడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి, అభివృద్ధి బాటలో రాష్ట్రాన్ని నడిపిస్తున్నాడని తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తన నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు ప్రభుత్వం ద్వారా పలుసార్లు నిధులను తెచ్చి, ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు కాలంగి శ్రీనివాసులు, వార్డు ఇన్చార్జులు నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మహేంద్ర ట్రాక్టర్ షోరూం ప్రారంభం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణము నందు అనంతపురం రోడ్డులో గురువారం నూతనంగా మహేంద్ర ట్రాక్టర్ షోరూమ్ ను పూజలు చేసి ప్రారంభించారు. పెనుకొండ ప్రాంతంలో రైతులకు అందుబాటులో ఉండే విధంగా ట్రాక్టర్లను, సర్వీసింగ్ సెంటర్లను ఏర్పాటు చేశామని మేనేజింగ్ పార్ట్నర్స్ శ్రీనివాస్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, తెలిపారు. ఈ కార్యక్రమంలో వినాయక మోటార్స్ సీఈవో వెంకటేష్ పాల్గొని షో రూమ్ ను ప్రారంభించారు. మొదటి ట్రాక్టర్ ను మండల పరిధిలోని వెంకటగిరి పాలెం గ్రామానికి చెందిన నారాయణప్పకు టాక్టర్ ను అందజేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు చేయాలి

ధర్మవరం బార్ అసోసియేషన్ కార్యదర్శి విజయ రాఘవేంద్ర డిమాండ్

విశాలాంధ్ర-ధర్మవరం: భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు చేసేంతవరకు మా పోరాటాలు ఆగవని ధర్మవరం బార్ అసోసియేషన్ కార్యదర్శి విజయ రాఘవేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం కళ్లకు గంతలు కట్టుకొని తమ నిరసన తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత రెండు రోజులుగా మా నిరసనలు తెలుపుతున్న ప్రభుత్వం నుండి స్పందన రాకపోవడం దారుణమన్నారు. అందుకే మా సమస్యలు పరిష్కరించేంత వరకు కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రజా వ్యతిరేకమైన ఈ చట్టాన్ని రద్దు చేయాలనీ, దీని ప్రకారం స్థిరాసి విషయంలో తగాదాలు ఏర్పడితే పరిష్కరించే అధికారం సివిల్ కోర్టుల పరిధిలో నుంచి తప్పించి, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే జిల్లాస్థాయి ట్రిబ్యునల్ కు అప్పగిస్తారన్నారు. ఈ ట్రిబ్యునల్ నిర్ణయంపై అప్పిలు అధికారం హైకోర్టు కు మాత్రమే ఇవ్వారని తెలిపారు.న్యాయ నిపుణులతో సంప్రదించ కుండా ప్రజాభిప్రాయం లేకుండా ఏకపక్షంగా రూపొందించిన ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఇళ్లు కూల్చడం దుర్మార్గమైన చర్య

విశాలాంధ్ర-ధర్మవరం: కదిరి రైల్వే గేట్ ఫ్లైఓవర్ బ్రిడ్జ్ నిర్మాణంలో హైకోర్టులో స్టే ఉన్నందున ఇల్లు కూల్చడం దుర్మార్గమైన చర్య అని ధర్మారం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కదిరి గేటు పరిసర ప్రాంతాలలో జెసిబి తో ఇల్లును కూల్చుతున్నారన్న సమాచారాన్ని అందుకున్న పరిటాల శ్రీరామ్ అక్కడికి చేరుకున్నారు. తదుపరి బాధితులతో వారు మాట్లాడారు. ఆర్ అండ్ బి అధికారుల తీరుపై వారు తీవ్రస్థాయిలో ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కదిరి రైల్వే గేట్ ఫైబర్ బాధిత కుటుంబాలకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.బాధిత కుటుంబాలకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, తదుపరి హైకోర్టులో స్టే ఉన్నా కూడా, కుటుంబాల ఇళ్ళను కూర్చోడానికి ఆర్ అండ్ బి అధికారులు ఎలా చేరుకుంటారని నిలదీశారు. అధికారులు కూడా చెత్త పరంగా పోవాలని ఏకపక్షంగా వ్యవహరించడం అంత మంచిది కాదని తెలిపారు. తదుపరి ఆర్ అండ్ బి ఈ తో కూల్చివేత ఆపివేయాలని తెలపగా, విధి లేని పరిస్థితుల్లో అధికారులు వెనుతిరిగారు. బాధిత కుటుంబాలకు తగిన రీతిలో నష్టపరిహారం చెల్లించేంతవరకు బాధితుల ఇండ్లు తొలగించడం లో తాము అడ్డుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పుట్టపర్తికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం రైల్వే స్టేషన్ నుండి పుట్టపర్తికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని డిపో మేనేజర్ వి. సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టపర్తి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్కు 45 రోజులు పాటు రైలు రద్దు కావడంతో, భక్తాధులను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రయాణికులు భక్తాతలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. మరిన్ని వివరాలకు డిపో మేనేజర్ సెల్ నెంబర్ 9959225859 కు గాని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లు సెల్ నెంబర్ 6300220650 లేదా 7382860947 కు సంప్రదించాలని వారు తెలిపారు.

సంగీత విభావరిని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - ధర్మవరం : పట్టణంలోని కళాజ్యోతి ప్రాంగణమునందు ఈనెల 10వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు నిర్వహించబడే సంగీత విభావరి అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గంటసాల కళారాదనా సమితి బాలం శ్రీనివాసులు, సోలిగాళ్ల చిన్న వెంకటేశులు, సత్రశాల ప్రసన్నకుమార్, కే తా గోపాల్, పూజారి రామాంజనేయులు, పూజారి లక్ష్మీనారాయణ, పులిచెర్ల శ్రీనివాసులు తెలిపారు. అనంతరం వారు సాంస్కృతిక మండలిలో" సంగీత విభావరి" యొక్క కరపత్రాలను విడుదల చేశారు. ముఖ్యఅతిథిగా ఆర్డీవో రమేష్ రెడ్డి, సభాధ్యక్షులుగా కళాజ్యోతి సంస్థ అధ్యక్షులు కుంటిమల నారాయణ హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాయని గాయకులుగా బాలం శ్రీనివాసులు, కేతా గోపాల్, పూజారి రామాంజనేయులు, జ్యోతి- అనంతపురం, పులిచెర్ల శ్రీహరి, ప్రేమ్ నాథ్- కీబోర్డ్ ప్లేయర్,- కళ్యాణదుర్గం, రాజు- రిథమ్ ప్యాడ్ ప్లేయర్- ఎమ్మిగనూరు,పూజారి లక్ష్మీనారాయణ,పులిచెర్ల శ్రీనివాసులు,జల్లి శ్రీరాములు, బి.సుమలత- అనంతపురం, బి.రమణ-తబలా ప్లేయర్- కదిరి లచే ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కావున అభిమానులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

జిల్లాకలెక్టర్ పై ఆరోపణలు చేస్తే సహించం

విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లా కలెక్టర్పై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నాయకులు హెచ్చరించారు. గురువారం జిల్లా వ్యాప్తంగా, అన్ని ఉద్యోగ సంఘాల నాయకులు, రెవిన్యూ ఉద్యోగ సంఘాల వారు తీవ్రంగా ఖండించారు. సిఎం పర్యటన సందర్భంగా ప్రోటోకాల్ ని అనుసరించి పాస్ లు మంజూరు చేస్తారని నియమ నిభందనలు తెలుసుకోకుండా దీనికి కారణం కలెక్టరేనంటూ ఒక బాధ్యత గల ఐ.ఏ.ఎస్. అధికారిని దూషించిన నేతల పై తగిన చర్యలు తీసుకోవాలని సత్య సాయి జిల్లా అన్ని శాఖల ఉద్యోగాల సంఘాల నాయకులు, రెవిన్యూ అధికారులు గురువారం నాడు పై విషయాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ విషయం పై తగిన చర్యలు గైకొనాలని పోలీస్ ఉన్నతాదికారికి విజ్ఞప్తి చేశారు.

ప్రజల అభ్యున్నతే వైసీపీ లక్ష్యం

విశాలాంధ్ర - కదిరి : ప్రజల అభ్యనతే జగనన్న లక్ష్యమని ఎమ్మెల్యే డా.సిద్దారెడ్డి తెలిపారు. గురువారం పట్టణ పరిధిలోని 16వార్డు బేరిపల్లి క్వార్టర్స్ లో వార్డు సచివాలయం పరిధిలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలనే కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దా రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా ఎక్కడ కూడా వివక్షత అన్న పదానికి తావు లేకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా జగనన్న నాయకత్వంలో పనిచేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా యువ నాయకులు అనిల్ కుమార్ రెడ్డి,సంబంధిత అధికారులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు,శుక్రవారం 08, డిసెంబర్ 2023

ప్రభుత్వ భూమిని పరిశీలించిన తహశీల్దార్

పరిష్కారం అయ్యే వరకు పేదలు స్థలాల లోనే ఉంటారు

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఇంతియాజ్

విశాలాంధ్ర -గోరంట్ల: మండలం లోని పాలసముద్రం గ్రామానికి చెందిన ఇల్లు లేని నిరుపేదలు దరఖాస్తుదారులు , పట్టాదారులు అందరూ కలిసి పాలసముద్రం క్రాస్ లో ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 125 నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కంపచెట్లు, కలుపు మొక్కలు తొలగిస్తూ గత రెండు రోజుల క్రితం స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయమై నేటి దినం మండల తాసిల్దార్ వారు పేదల స్వాధీన భూమిని పరిశీలించి స్థానికంగా ఉండి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఇళ్ల స్థలాల పట్టాలు ఇస్తామని, గతంలో పట్టాలు ఉన్న ప్రతి ఒక్కరికి ప్లాట్లు 15 రోజులలోపు గుర్తించి కేటాయిస్తామని మరియు స్వాధీన అనుభవంలో ఉన్న పేదలకు పొజిషన్ సర్టిఫికెట్లు చెల్లించడానికి చర్యలు తీసుకుంటామని అందుకు నేటి దినం మండల సర్వేయర్ ని పంపించి మొత్తం భూమిని సర్వే చేయించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు ,అదేవిధంగా ఇండ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న పేదల దరఖాస్తులు అన్నింటిని మూడు రోజుల్లో ఆన్లైన్ చేస్తామని అవసరమైన ఆధార్, రేషన్ , మరియు ఓటర్ కార్డులు చెల్లించాలని దరఖాస్తుదారులను కోరి అంతవరకు పోరాటాన్ని విరమించుకోవాలని కోరగా జోక్యం చేసుకున్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ తహసిల్దార్ తో మాట్లాడుతూ చెప్పిన హామీ ప్రకారం అమలు పూర్తయ్యేంతవరకు పేదలు వారి స్వాధీన అనుభవ స్థలాల్లో ఉంటారని భూమిని వదిలిపోయే ప్రసక్తే లేదని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలతో ఇళ్ల స్థలాల సాధన కోసం పోరాట కమిటీని 28 మందితో ఏర్పాటు చేశారు, ఇళ్ల స్థలాల సాధన పోరాట కమిటీ మండల అధ్యక్ష కార్యదర్శులుగా అశ్విని వజీర్ కోశాధికారిగా అచ్చమ్మ , వెంకట లక్ష్మమ్మ మిగిలిన వారిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు,ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్ , పెద్దన్న , కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు హనుమయ్య , రమణ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశులు , సిపిఎం పార్టీ నాయకులు కొండా వెంకటేశులు , రామకృష్ణ , మాబు మరియు 200 మంది పేదలు పాల్గొన్నారు.

భూ రికార్డులను మారుస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద గురువారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆర్. శ్రీనివాసులు ఎస్సీల భూ రికార్డులను ఆన్లైన్లో తారుమారు చేస్తున్న రెవెన్యూ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఎస్డిటి రాజాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీల భూములను అగ్రకులాల వారితో ముడుపులు తీసుకొని ఆన్లైన్లో అగ్రకులాల వారి పేర్లు రెవిన్యూ సిబ్బంది నమోదు చేస్తున్నారన్నారు. గతంలో పనిచేసిన రెవిన్యూ సిబ్బంది పేద రైతులు ఎస్సీ మాదిగలకు చెందిన భూములను చిన్నవలమడ గ్రామానికి చెందిన తలారి పుల్లమ్మ భూమిని గొంది మురళీకృష్ణ పేరును ఎక్కించారు. ఈ మధ్య కాలంలో రావి వెంకటాంపల్లికి చెందిన సర్వేనెంబర్ 717-ఏ లోని 4.58 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ ల్యాండ్ భూమిని ఆన్లైన్లో రెవిన్యూ సిబ్బంది తొలగించారు. 717-ఏ సర్వే భూమిని వెంటనే భూమి యజమాని పేరును ఆన్లైన్లో నమోదు చేయాలి. లేనిపక్షంలో వచ్చే సోమవారం ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు. అలాగే ఎమ్మార్వో ఆఫీస్ లో జరుగుతున్న అవినీతి అక్రమాలను కలెక్టర్, ఆర్డిఓ దృష్టికి తీసుకెళ్తామని తెలియ జేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్, జూటూరు రామకృష్ణ, వల్లె భాస్కర్, తిమ్మాపురం చంద్ర, బి.రంగయ్య, రాఘవ, కొలిమి లక్ష్మీనారాయణ, జయరాముడు పాల్గొన్నారు.

మహిళలు, విద్యార్థులు ఆరోగ్యం పై ప్రత్యేక సిద్ధపెట్టాలి

విశాలాంధ్ర - రాప్తాడు : మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం సంతోషంగా ఉంటుందని, శారీరక మానసిక రుగ్మతలకు లోనుకాకుండా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఈఓ ఆనంద్ కుమార్ సూచించారు. హంపాపురం సమీపంలోని ఎస్వీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం సాయంత్రం మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో మహిళలకు, విద్యార్థినులకు ఆరోగ్యం ఆవశ్యకతపై ప్రముఖ వైద్యనిపుణురాలు డాక్టర్ చవ్వా బిందురెడ్డి, డాక్టర్ గీతా దేవినేని, డాక్టర్ అక్షిత అవగాహన కల్పించారు. సంప్రదాయ ఆహారాన్ని తీసుకోవడం వల్ల మధుమేహం నుంచి బయట పడవచ్చన్నారు. మనం ఇంటి ముందున్న వేప చెట్టును నిర్లక్ష్యంగా చూస్తుంటామని.. అదే వేప ఆకును ఉపయోగించి ఇతర దేశాల్లో మధుమేహ వ్యాధికి మందుగా వాడుతున్నారన్నారు. మహిళలు తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. విద్యార్థినులు అధికంగా సెల్ ఫోన్లకు అలవాటు పడి బానిసలుగా మారుతున్నారని వాటి నుంచి బయటపడాలన్నారు. పోషకహారంతో కూడిన పిండి పదార్థాలు తినడం వల్ల వ్యాధులు దరిచేరవన్నారు. విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి జీవితంలో స్థిరపడాలన్నారు. విద్యార్థినులు ఇత్త వయసులో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల భవిష్యత్తులో

అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల మాట విని జీవితానికి బాటలు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వీ.బీ.ఆర్.శర్మ, చైర్మన్ బీవీ క్రిష్టారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నెపూస రవీంద్రరెడ్డి, సీఈఓ ఆనందకుమార్, ఎండీ వెన్నపూస రమాకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ సూర్యశేఖర్ రెడ్డి, ఈవెంట్ విభాగం విధ్యార్థినులు పాల్గొన్నారు.

ఓట్ల తొలగింపుకు కుట్ర

విశాలాంధ్ర- అనంతపురం రూరల్: భారీ ఎత్తున ఓట్ల తొలగింపుకు వైసీపీ నాయకులు ఫామ్ 7 ద్వారా తెర లేపారని అందుకు సంబంధించిన పూర్తి ఆధారాలతో నాయక్ నగర్ చెందిన టిడిపి శ్రేణులు ఆర్డిఓ గ్రంధి శ్రీనివాసులుకు కు వినతి పత్రం అందించారు. గురువారం 33వ డివిజన్ కు చెందిన నాయక్ నగర్ టిడిపి శ్రేణులు ఆర్డీవోకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫామ్-7 ద్వారా 300 ఓట్ల తొలగింపు చేపట్టారని, 30 సంవత్సరాల నుంచి నివాసముంటున్న వారిని కూడా తొలగించారని పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గోపాల్, సాకే జయప్ప, ధను, రామాంజనేయులు, గంగన్న, అమర్, తిమ్మరాజు, కళ్యాణ్, సాకే తేజ, రాము, రాజు, దేవరకొండ సోము, హరీష్ ,రాజశేఖర్, హన్ను, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయాలతో సువర్ణపాలన

ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

విశాలాంధ్ర - బుక్కరాయ సముద్రం : గ్రామ సచివాలయాలతో రాష్ట్రంలో సువర్ణపాలన జరుగుతోందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. బుక్కరాయసముద్రం మండలం చెన్నంపల్లి గ్రామంలో నూతన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే జొన్నలగడ్డ ప్రారంభించారు. గ్రామీణుల్లో కుల, మత, పార్టీలకతీతంగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తూ గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ప్రజలకు పాలన అనేది ఆమడ దూరంలో ఉంటే నేడు నేరుగా ప్రజల ఇంటివద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న విషయం ప్రజలు గ్రహించాలన్నారు. గత ప్రభుత్వంలో రైతులు సబ్సిడీలు పొందాలంటే కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణాలు చేసేవారన్నారు. రైతుల కష్టాలను సీఎం జగన్మోహన్ రెడ్డి గుర్తించి గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతు పండించే పంట నుంచి పంట అమ్ముకునే వరకు రైతు భరోసా కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గం చిన్న హెూతూరు గ్రామంలో సుంకలమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గత మూడు రోజులుగా విగ్రహ ప్రతిష్టకు సంబంధించిన పూజా కార్యక్రమాలను నిర్వహించగా గురువారం అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాలనుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

ఘనంగా వినాయక విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - రాప్తాడు : మండల తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఉదయం వినాయక విగ్రహాన్ని తహశీల్దార్ సి.మునివేలు ఆధ్వర్యంలో వాసుదేవరావు వేదమంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా ప్రతిష్టించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్, రామాంజనేయులు సర్వేయర్ రామాంజనేయులు, ఆర్ఐ హేమలత, వీఆర్ఓలు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల పరిధిలోని సోమలాపురం ప్రభుత్వ హైస్కూల్ నందు మాస్ ఎడ్యుకేషన్ అండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు హెచ్ఐవి/ఎయిడ్స్ పైఅవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ అశోక్ మాట్లాడుతూ ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, అంటించుకునే వ్యాధి అన్నారు. ఎయిడ్స్ వచ్చిన వారిపట్ల వివక్ష చూపరాదని, వారిని అందరించాలని తెలిపారు. ఎంఎల్‌హెచ్‌పి సుజాత మాట్లాడుతూ ఎయిడ్స్ నాలుగు విధాలుగా వస్తుందని, కలుషిత సిరంజీల ద్వారా, కలుషిత బ్లడ్ ద్వారా, అపరిచిత వ్యక్తులతో లైంగికంగా పాల్గొనడం ద్వారా, హెచ్ఐవి తల్లి నుండి బిడ్డకు వ్యాపిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు వరలక్ష్మి, నర్స్ రోజా, ఆశావర్కర్ మల్లమ్మ, మాస్ఎడ్యుకేషన్ సిబ్బంది మంగళమ్మ, షిలావతి, ప్రియాంక పాల్గొన్నారు.

క్రికెట్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర -కూడేరు: మండల కేంద్రంలో కూడేరు గ్రామ సచివాలయం 2 లో గురువారం క్రీడల సామగ్రిని ఎంపీపీ నారాయణరెడ్డి, వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి, మండల ఎంఈఓ చంద్రశేఖర్, తదితరులు సచివాలయ ఉద్యోగులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలన్నారు. క్రీడలు ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయన్నారు.

ప్రదీప్ రాజు కు డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర - జెఎన్టియుఏ : జేఎన్టీయూ ఏ యూనివర్సిటీ అనంతపురంలో రసాయన శాస్త్రం విభాగంలో ప్రొ ఎన్.దేవన్న పర్యవేక్షణలోబడబాగ్ని ప్రదీప్ రాజు "సింథసిస్, క్యరెక్టరైజేషన్ అండ్ అంటిమైక్రోబియల్ స్టడీస్ ఆన్ నికెల్, కాపర్ అండ్ మెగ్నీషయం సబ్టిట్యూటెడ్ జింక్ ఫెర్రిట్ నానోపార్టికల్స్" అనే అంశం పై పరిశోధన చేసినందుకు డాక్టర్లు ప్రధానం చేశారు. అధ్యాపక బృందం, పరిశోధక విద్యార్థులు అభినందనలు తెలిపారు.

ఆల్ ఇండియా ర్యాంకు సాధించిన సజియ సహనారా

విశాలాంధ్ర-ఉరవకొండ: నియోజకవర్గం విడవనకల్లో మండలం హావలికి గ్రామానికి చెందిన సర్మస్ వలి ఫరీదా దంపతులకు చెందిన సజియ సహనార కేంద్రీయ విశ్వవిద్యాలయానికి సంబంధించిన పోటీ పరీక్షలలో ఆల్ ఇండియా 34వ ర్యాంకు సాధించారు. సజియా సహనార ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు రాయదుర్గం, ఇంటర్మీడియట్ అనంతపురం, డిగ్రీ కర్నూలు జిల్లాలో విద్యనుభ్యసించింది చిన్నప్పటినుంచి చదువుపై ప్రత్యేక శ్రద్ధ ఉన్నట్లు గమనించిన తల్లిదండ్రులుతో పాటు బాబాయ్ గౌస్ పీరా సహాయ సహకారంతో కష్టపడి చదివి దేశవ్యాప్తంగా జరిగిన కేవీఎస్ ఉపాధ్యాయ పరీక్షలలో దేశంలో 34వ ర్యాంకు రాష్ట్రంలో రెండవ ర్యాంకు సాధించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గుత్తి ఆర్ఎస్ లో ఉన్న పీఎం కెవిఎస్ పాఠశాలలో ప్రైమరీ టీచర్‌గా బాధ్యతలు చేపట్టినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు తమ కుమార్తెకు ఉపాధ్యాయ ఉద్యోగం రావడంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామంలో ఇరుగుపొరుగువారు బుక్కపట్నం డైట్ కళాశాలలో విద్య నభ్యసించినందున కళాశాల బృందం వారు అభినందించి స్వీట్లు పంచుకున్నారు.

కాశిరెడ్డి నాయన జయంతిని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - తాడిపత్రి : పట్టణంలోని యల్లనూరు రోడ్డు చౌడమ్మ గుడి సమీపంలో జయనగర్ కాలనీ ఏడవ రోడ్డులో కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో ఈనెల 26, 27వ తేదీలలో నిర్వహించు కాశిరెడ్డి నాయన జయంతిని విజయవంతం చేయాలని ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి భక్తులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశిరెడ్డి నాయన ఆశ్రమం నిర్వాహకులు ఎం. శ్రీనాథ్ రెడ్డి ఆయన ధర్మపత్ని ఎస్. అరుణ ఆధ్వర్యంలో కాశిరెడ్డి నాయన జయంతి సందర్భంగా ఆరాధన, ఊరేగింపు, భజన, అన్నదానం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే ప్రతి ఒక్కరూ విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నారు.

సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర-పామిడి: పట్టణం పరిధిలో 20వ వార్డు నందు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం లో భాగంగా గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ శాసనసభ్యులు ఆర్.జితేంద్ర గౌడ్ ప్రజా సమావేశం ద్వారా సంక్షేమ పథకాలు వివరించి బాండు పేపర్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్నీ మరచి దుర్మార్గపాలన సాగుస్తున్నరని, సామాన్యుడు జీవించలేని విధంగా అధిక ధరలు పెంచేసి దోచుకుంటున్నారని, ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాస్తున్నారని, ఏ తప్పు చేయని చంద్రబాబు పై తప్పుడు కేసులు పెట్టి రిమాండ్ కు పంపి అనారోగ్యంపాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మినారాయణ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు రంగస్వామి, గౌస్ పీరా జింకల రామకృష్ణ, వడ్డే శివకుమార్, బొమ్మ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల అభివృద్ధికి ప్రాధాన్యత

విశాలాంధ్ర - ఉరవకొండ : గతంలో ఎన్నడూ ఏ ప్రభుత్వము ముస్లింల అభివృద్ధికి ఇవ్వనంత ప్రాధాన్యతను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చారని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఉరవకొండ పట్టణంలో ఉన్న మదర్సాలలో త్రాగునీటి సమస్యను తీర్చినందుకు ఆయా మదర్సాల ప్రతినిధులు గురువారం మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డికి కృతజ్ఞతలు తెలపడానికి స్థానిక మదర్సాలో సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహమ్మద్, అనంతపురం మేయర్ వసీం సలీమ్, జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు రిజ్వాన్, జిల్లా సెక్రటరీ ఖాజా, జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షుడు సైఫుల్లా బేగ్, పిఏసీఎస్ చైర్మన్ వడ్ల షేక్షావలి, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ మీరం బాషా,కో అప్షన్ పామిడి సలీమ్, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, సర్పంచ్ లలిత, ఎంపీపీ నరసింహులు, జడ్పిటీసీ పార్వతమ్మ, ఉప సర్పంచ్ వన్నప్ప, హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జగనన్న సీఎం అయ్యాక ముస్లింలకు అన్నివిధాలుగా అండగా వుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లిం మైనార్టీ నాయకులు మత పెద్దలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలోనే దేశం సుభిక్షం

- 6 గ్యారంటీలతో మళ్ళీ కాంగ్రెస్ అధికారంలోకి
- తెలంగాణ ముఖ్యమంత్రి గా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం
- బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచుకున్న గోరంట్ల కాంగ్రెస్ నాయకులు

విశాలాంధ్ర - గోరంట్ల : ఇందిరమ్మ రాజ్యం, సోనియాగాంధీ నాయకత్వంలోని దేశం సుభిక్షంగా అభివృద్ధి పథంలో నడుస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు, ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నూతన ముఖ్యమంత్రిగా డైనమిక్ లీడర్ ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పెనుగొండ నియోజకవర్గం లో గల గోరంట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు, అలాగే కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే ప్రజలు సుభిక్షంగా ఉంటారని దేశ ప్రజలు రాహుల్ గాంధీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలుగు ప్రజలు కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో అధికారంలోకి తీసుకువచ్చారు, అలాగే ఆంధ్రప్రదేశ్లో కూడా కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలతో అధికారంలోకి రాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు , ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా ఒక కాంగ్రెస్ పార్టీతను సాధ్యం 500 గ్యాస్ సిలిండర్ ఉచిత బస్సు ప్రయాణం చేయూత, రైతు రుణమాఫీ జరగాలన్న అనేక ప్రాజెక్టులు కట్టాలన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే ఇవన్నీ సాధ్యమవుతాయన్నారు, ఈ కార్యక్రమంలో పెనుగొండ నియోజకవర్గ ఇన్చార్జ్ నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు రాజారెడ్డి, మండల కన్వీనర్ బోయ లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి రాగి మేక లపల్లి నరసింహులు, ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు టైలర్ బాబు, మైనార్టీ కనీరు దస్తగిరి, కమ్మవారిపల్లి కళ్యాణ్, గంగంపల్లి సుబ్బిరెడ్డి, జేకే కుష్వంత్ , బిసి సెల్ మండల అధ్యక్షులు బుదిలి వాండ్లపల్లి వేణు ,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కి పూర్వ వైభవం వస్తుంది

విశాలాంధ్ర-తనకల్లు: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగిరేసి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయకర్త డాక్టర్ మస్తాన్ బాబు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో బాణాసంచి పేలుస్తూ, మిఠాయిలు పంచిపెట్టి కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ప్రగతి పథకంలో పయనించగలదని ఆంధ్రాలో కూడా కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని తనకల్లు మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మస్తాన్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. చిన్నతనం నుంచి నాయకత్వ లక్షణాలతో ఒక పాత్రికేయుడిగా ప్రస్థానాన్ని కొనసాగిస్తూ ఒక జడ్పిటిసి సభ్యులుగా, ఎమ్మెల్సీగా, శాసనసభ సభ్యులుగా ఎన్నికైన విషయము విదేతమే న్నారు. ప్రతిపక్షంలో ప్రజా సమస్యల పై రాజీలేని పోరాటం సాగిస్తూ ప్రజా నేతగా ఎదగడం జరిగింద న్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ సోమశేఖర్ యాదవ్, చిన్న శ్రీనివాసులు యాదవ్, రమేష్ నాయుడు, రామాంజనేయులు యాదవ్, సురేంద్ర యాదవ్, సిపిఐ రైతు సంఘం నాయకులు చౌడప్ప యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు తోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్

మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కళ్యాణ్ దుర్గం మాజీ ఎమ్మెల్యే ఉన్న హనుమంతరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని సముద్రంలో బాబు షిరిడి భవిష్యత్తు సుబ్బారెడ్డి కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం లో పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలంటే జగన్మో హన్ రెడ్డి ప్రభుత్వం గద్దె దిగాలని చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ కార్యక్రమాల అమలుతోనే మరింత మెరుగైన సంక్షేమ అందుతుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఉన్నం వరలక్ష్మీ, ఉన్నం వాణి ఆధ్వర్యంలో మహిళ లకు చీరలు, పసుపు, కుంకుమ అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు, సీనియర్ నాయకులు ఆర్జీ శివశంకర్, గోవిందరెడ్డి, మాజీ జెడ్పిటిసి కొల్లాపురప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నియంత్రణ పై అవగాహన

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : అనంతపురంలోని ఆదర్శ నర్సింగ్ కళాశాలలో హెచ్ఐవి నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వై.యామిని ,వైస్ ప్రిన్సిపాల్ రెడ్డప్ప రిడ్స్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది నరేష్ బాబు, విజయ భాస్కర్ మాట్లాడుతూ ప్రపంచ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నియంత్రణ మండలి ప్రాజెక్టు వారి ఆదేశాలతో వివిధ కళాశాలలో విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని వర్గాల వారు అవగాహన కలిగి ఉండాలని ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. హెచ్ఐవి ఎలా సోకుతుంది తర్వాత ఎక్కడ మందులు తీసుకోవాలి ఎలా వాడాలి తెల్ల రక్త కణాలు సంఖ్యను ఎలా తెలుసుకోవాలి వైరల్ పరీక్ష ఎక్కడ చేసుకోవాలి అనే విషయాల పైన విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం ద్వారా హెచ్ఐవి లేని సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది ,రిడ్స్ సిబ్బంది నరేష్ బాబు, భాస్కర్,శకుంతల శంషాబాద్, షెక్షవలి అనిలా, అలివేలు, అరుణ , విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీ సమావేశానికి తరలిరండి

విశాలాంధ్ర - అగళి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు ఆదేశాల మేరకు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు మడకశిర పట్టణంలోని యాదవ కళ్యాణమండపంలో జరిగే సమావేశానికి మండలం నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని జడ్పీటీసీ ఉమేష్,కన్వీనర్ కుమార్ స్వామి తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ప్రస్తుత,మాజీ ప్రజా ప్రతినిధుల సభ ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. కావున ప్రస్తుత జడ్పిటిసి,మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శులు అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, మాజీ కన్వీనర్లు, ప్రస్తుత ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, ప్రస్తుత సర్పంచులు, మాజీ సర్పంచులు, ప్రస్తుత సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, ప్రస్తుత చెరువు సంఘం అధ్యక్షులు,మాజీ చెరువు సంఘం అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జి, యూనిట్ ఇన్చార్జులు,బూత్ కన్వీనర్లు,పంచాయితీ వార్డు మెంబర్లు,మాజీ వార్డ్ మెంబర్లు,స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు అందరూ ఈ కార్యక్రమానికి తప్పక హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గా బెల్లం నజీర్

విశాలాంధ్ర -కొత్తచెరువు: మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గా బెల్లం నజీర్ భాషను నియమించినట్లు ఉత్తర్వులు వెలువడ్డాయని ఆయన తెలిపారు. తనకు ఈ పదవి ఇచ్చినందుకు డిసిసి అధ్యక్షులు సుధాకర్‌కి,పుట్టపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బాలాజీ మనోహర్ కి,హిందూపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు హమాన్ ఉల్లాకి,ఈ పదవి ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

వివాహ వేడుకల్లో ఎంపీడీఓ ఈఓఆర్డి

విశాలాంధ్ర-గుడిబండ : గుడిబండ మండల పరిధిలోని మందలపల్లి గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శి అమరేష్ వివాహ వేడుకలు గుడిబండ పట్టణంలోని టీటీడీ కళ్యాణమండపం లో ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకల్లో ఎంపీడీవో రామారావు,ఈఓఆర్డి నాగరాజునాయక్, డిప్యూటీ తాసిల్దార్ రాంభూపాల్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ నాయక్, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ ఎస్ ఆర్ నాగరాజు, వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ స్థానిక సర్పంచ్ కరుణాకర్ గౌడ్ సీనియర్ జర్నలిస్ట్ బిహెచ్ రాయుడు,తెదేపా సీనియర్ నాయకులు లెజెండ్ సుధాకర్,సర్పంచులు తిప్పేస్వామి,అశ్వత్,జగదాంబ క్రిష్ణప్ప, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు గోవిందప్ప, రమేష్, దాదాఖలందర్, అజయ్, రాజేంద్ర,గిరి తదితరులు పాల్గొన్నారు.